


జాతీయ తెలుగు దినపత్రిక
# తెహెల్కా
ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 106 | శనివారం ,23 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## పార్టీ పటిష్ట కోసం ఉమ్మడి జిల్లా నాయకత్వం బాధ్యత వహించాలి



-ఉమ్మడి జిల్లా నాయకులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భేటీ

తేహెల్కా న్యూస్: ఎస్ఐఆర్ లో గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ బిడ్డల ఓట్లు పోకుండా చూస్తాం అని బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అంశంలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా కలుస్తాం అన్నారు.పార్టీ తరఫున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడుతాం అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో పార్టీ సమీక్ష సమావేశం 2లో..

## రైతులు ఇబ్బంది పడుతున్న ముఖ్యమంత్రి పట్టించుకోవటం లేదు



- రెండున్నరేళ్లుగా వ్యవసాయశాఖ పై కనీసం రివ్యూ చేయలేదు
- ధాన్యం కొనకుండా, తరుగు పేరుతో రైతులకు అన్యాయం
- తక్షణమే ప్రభుత్వం స్పందించాలి. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- ప్రభుత్వానికి టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరిక

2

### హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

# సరికొత్త చరిత్ర




-తాజా రికార్డుతో దక్షిణ భారతదేశంలోనే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో నిమ్స్ నెంబర్ వన్

-కిడ్నీ బాధితులకు నిమ్స్ వరప్రసాదం.రికార్డు సాధించిన వైద్య బృందానికి సీఎం సెల్యూట్

-కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత

-2000 ఆపరేషన్లు పూర్తి చేసి దేశంలో మూడో స్థానంలో నిలిచిన ఆసుపత్రి

-వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

-95 శాతం ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా నిర్వహించడం విశేషం

-దక్షిణ భారత దేశంలో కిడ్నీ మార్పిడులలో నిమ్స్ మొదటి స్థానం

తేహెల్కా న్యూస్: హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సరికొత్త చరిత్ర సృష్టించింది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పునర్జన్మ ప్రసాదిస్తూ తాజాగా 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసింది. నిమ్స్ సాధించిన ఈ అరుదైన మరియు అద్భుతమైన మైలురాయిపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నిమ్స్ నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాల వైద్యులు, సిబ్బందిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ రంగంలో నాణ్యమైన కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో నిమ్స్ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. తాజా రికార్డుతో దక్షిణ భారతదేశంలోనే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో నిమ్స్ నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక దేశవ్యాప్తంగా చూసుకుంటే నిమ్స్ అత్యున్నతమైన మూడో స్థానంలో నిలిచింది. దేశంలో టాప్-3 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఆసుపత్రులు ఐకేడీఆర్‌సీ -



గుజరాత్ (తొలి స్థానం) క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ - లూథియానా (రెండో స్థానం)
నిమ్స్- హైదరాబాద్ (మూడో స్థానం)
కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలతో కూడుకున్న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పేదలకు ఉచితంగా అందించి అండగా నిలిచింది. నిమ్స్‌లో జరిగిన మొత్తం 2,000 కిడ్నీ మార్పిడి చికిత్సల్లో ఏకంగా 95 శాతం శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ మరియు సీఎం సహాయనిధి ద్వారా ఉచితంగా జరిగాయి. అంటే దాదాపు 1,900 మంది పేద రోగులకు 2లో..

# ప్రజా పాలనతో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి



-ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం, అధికారులు--ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలి

-జిల్లా అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెట్టించాలి

-రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలి

-రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

తేహెల్కా న్యూస్: ప్రజా పాలనలో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే జిల్లా అభివృద్ధి వేగంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేసి, నాగర్ కర్నూలు జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజా పాలనను ఆదర్శంగా నిలపాలని మంత్రి ప్రజా ప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు.శు క్రవారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కేంద్రంలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాస్థాయి ప్రజా పాలన సమావేశా న్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ 2లో..

## అంతర్ జిల్లాల ట్రాన్స్ ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్




తేహెల్కా న్యూస్: నిజామాబాద్ జిల్లాలో ట్రాన్స్ఫార్మర్ లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ ను దొంగిలించే అంతర్ జిల్లా దొంగల ముఠాను నిజామాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొమ్మిది మంది గల ముఠాలో ఏడుగురిని అదుపు లోకి తీసుకోగా ఇద్దరు పరారీ లో ఉన్నారు.నిజామాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం2లో..

## రూ.2 వేలు చెల్లిస్తే చంచల్‌గూడ జైల్లో ఒక రోజు గడిపే చాన్స్... నెటిజన్ల స్పందనలు ఇలా ఉన్నాయి!

-ఫీల్ ది జైల్' పై సోషల్ మీడియాలో వెల్లువెత్తిన ఫన్నీ కామెంట్స్
-డబ్బు చెల్లించి జైలు జీవితాన్ని అనుభవించే వినూత్న అవకాశం
-చంచల్‌గూడ జైలులో గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం
-24 గంటల జైలు అనుభవానికి రుసుము రూ.2000
-జైలు జీవితం, స్వేచ్ఛ విలువపై అవగాహన కల్పించడమే లక్ష్యం

తేహెల్కా న్యూస్:"ఏసీ ఉంటుందా? కపుల్స్ వెళ్లొచ్చా?", "నా మాజీ లవర్‌ను అక్కడ పెట్టొచ్చా?", "అదనంగా ఓ 500 ఇస్తే రెండు దెబ్బలు వేస్తారా?".. ఇవీ హైదరాబాద్‌లో ప్రారంభమైన 'ఫీల్ ది జైల్' కార్యక్రమంపై సోషల్ మీడియాలో పేలుతున్న కొన్ని ఫన్నీ కామెంట్లు. జైలు జీవితంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమం, నెటిజన్లకు మాత్రం

## వడదెబ్బఎఫెక్ట్!తెలంగాణ వ్యాప్తంగా22 మంది మృతి

-నిప్పుల కొలిమిలామారినతెలంగాణ
-అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా పెరుగుతున్న మరణాలు
-భానుడి భగభగలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

-వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క
-సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత
-వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు

2



## అంతర్ జిల్లాల ట్రాన్స్ ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్

నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ బోధన్ రూరల్ బోధన్ టౌన్ వర్ని కోటగిరి నిజామాబాద్ రూరల్ మోపాల్ డిచ్పల్లి జక్రన్ పల్లి ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసిన అంతర్ జిల్లా ట్రాన్స్ఫార్మర్స్ దొంగలు మొత్తం తొమ్మిది మంది జల్సాల కోసం ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ ను దొంగిలించే వారు. ముఠా గా ఏర్పడి ఈ దొంగతనాలకు పాల్పడ్డారని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మీడియా సమావేశం లో వెల్లడించారు.వీరి నుండి 80 కేజీల రాగి కాయల్స్ మూడు మోటార్ సైకిల్ నాలుగు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం సమయంలో రెంజల్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సాటాపూర్ బైపాస్ వద్ద వాహనాలు తనకి చేయగ ఐదుగురు వ్యక్తులు మూడు మోటారు సైకిళ్లపై అనుమానాస్పదంగా వస్తూ పోలీసు లను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వాళ్ల వద్ద గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ఫార్మర్ కాపర్ ట్రావెల్స్ ఉన్నాయి. నిందితులు మెదక్ మరియు బోధన్ కు చెందిన వాళ్ళు నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి బాన్సువాడ పిట్లం మద్నూర్ బిక్నూరు ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట పెద్ద కొడప్గల్ ఏరియాలలో 20 ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం చేశారు. చేగుంట వెల్దుర్తి ఏటీ ఏరియాలలో మొత్తం నాలుగు ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయలు సిద్దిపేట జిల్లాలో అక్కన్నపేట ఏరియాలో మొత్తం రెండు ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనం చేశారు. దొంగిలించిన కాపర్ కాయలను బోధన్ నిజామాబాద్ మరియు మేడ్చల్ చెందిన స్క్రాప్ షాప్ వాళ్లకు అమ్ముకున్నారనీ మీడియా సమావేశం లో సిపి వెల్లడించారు.దొంగలను పట్టుకోవడం కోసం ఎంతో శ్రమించిన సిబ్బందిని అభినందించారు.

## రూ.2 వేలు చెల్లిస్తే చంచల్‌గూడ జైల్లో ఒక రోజు గడిపే చాన్స్...

ఈ కార్యక్రమం, నెటిజన్లకు మాత్రం మీమ్స్, జోక్స్‌కు గొప్ప కంటెంట్‌గా మారింది. ఈ వార్త వైరల్ అవ్వడంతో, నెటిజన్లు తమ క్రియేటివిటీకి పదును పెడుతూ హాస్యభరితమైన పోస్టులతో హోరెత్తిస్తున్నారు. అసలు విషయానికొస్తే, చంచల్‌గూడ సెంట్రల్ జైలులో 'ఫీల్ ది జైల్' లేదా 'జైలు అనుభవం' అనే వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. దీని కింద, ఆసక్తి ఉన్న సాధారణ పౌరులు డబ్బు చెల్లించి ఒక రోజు పాటు జైలు జీవితాన్ని స్వయంగా అనుభవించవచ్చు. 12 గంటల బసకు రూ.1,000, 24 గంటల బసకు రూ.2,000 రుసుముగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఇనుప గ్రిల్స్, సాధారణ పడక, మట్టి కుండ, చిన్న వాష్‌రూమ్‌తో కూడిన ప్రత్యేక సెల్‌ను కేటాయిస్తారు. వారు జైలు నిబంధనలు పాటిస్తూ, అక్కడి రొటీన్‌ను అనుసరించాల్సి ఉంటుంది. ఇది కేవలం పర్యాటక ఆకర్షణ కాదని, జైలు జీవితంలోని కఠిన పరిస్థితులు, క్రమశిక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ విలువను ప్రజలకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంతో పాటే, జైలు ఆవరణలో నిజాం కాలం నుంచి నేటి జైలు వ్యవస్థ వరకు చరిత్రను వివరించే ఒక మ్యూజియంను కూడా ప్రారంభించారు. ఏదేమైనా, ఈ కార్యక్రమం యొక్క అసలు ఉద్దేశం కన్నా నెటిజన్ల ఫన్నీ కామెంట్లే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా ట్రెండ్ అవుతున్నాయి.

## వడదెబ్బఎఫెక్ట్!తెలంగాణ వ్యాప్తంగా 22 మంది మృతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

## హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సరికొత్త చరిత్ర

కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలతో కూడుకున్న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పేదలకు ఉచితంగా అందించి అండగా నిలిచింది. నిమ్స్‌లో జరిగిన మొత్తం 2,000 కిడ్నీ మార్పిడి చికిత్సల్లో ఏకంగా 95 శాతం శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ మరియు సీఎం సహాయనిధి ద్వారా ఉచితంగా జరిగాయి. అంటే దాదాపు 1,900 మంది పేద రోగులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిమ్స్ వైద్యులు ఉచితంగా కిడ్నీ మార్పిడి చేసి ప్రాణాలు నిలిపారు. గతంలో కంటే నిమ్స్ ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు మెరుగుపడటంతో కిడ్నీ మార్పిడిల వేగం పుంజుకుంది. 2023 జనవరి నుంచి ఇప్పటివరకు (గడిచిన 3 ఏళ్ల 4 నెలల కాలంలోనే) రికార్డు స్థాయిలో 500 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్ పూర్తి చేయడం విశేషం. నిరంతరాయంగా, అంకితభావంతో కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తున్న నిమ్స్ వైద్య బృందాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, వైద్య ప్రముఖులు కొనియాడుతున్నారు.

## ప్రజా పాలనతో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాస్థాయి ప్రజా పాలన సమావేశాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశాన్ని ప్రారంభించారు. ముందుగా తెలంగాణ జాతీయ గీతాలాపనతో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ......, ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఒక్కొక్కటి అమలు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, మహిళల ఆర్థిక అభివృద్ధిని పెంపొందించే విధంగా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అనేక కొత్త పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా రైతుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధానాల కారణంగా రాష్ట్రంపై భారీ అప్పుల భారం పడిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత పదేళ్లలో రూ. 8 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని మంత్రి ఆరోపించారు. ఈ అప్పుల కారణంగా ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 6500 కోట్ల వరకు వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. గతంలో 22 మంది ముఖ్యమంత్రులు 64 సంవత్సరాల పాలనలో మొత్తం రూ. 65 వేల కోట్ల అప్పులు మాత్రమే చేశారని, కానీ గత ప్రభుత్వం కేవలం పదేళ్ల వ్యవధిలోనే భారీ అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి



పెట్టిందని మంత్రి తెలిపారు.

రాష్ట్రం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎలాంటి వెనుకడుగు వేయడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికి చర్యలు**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాబోయే రెండున్నర సంవత్సరాల్లో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంను ప్రారంభించేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంచ్ అనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, జూన్ రెండో తేదీన ఒక లక్ష ఇండ్లు గృహప్రవేశాలు జరగనున్నాయని, ముఖ్యమంత్రి అదిలాబాదులో గృహప్రవేశాల కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు మంత్రి తెలిపారు. పాలమూరు ప్రాంతం ఎన్నో దశాబ్దాలుగా సాగునీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ఈ ప్రాంత రైతుల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలంటే పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కీలకమని పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాజెక్టుకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల పనులు నెమ్మదించాయని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినప్పటికీ, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆ ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు జిల్లాలోని వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 5,000 ఫైళ్లను రానున్నకు కొన్ని రోజుల్లో పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, నిర్దిష్ట గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవా దృక్పథంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు సాకారం అవుతాయని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా తదితర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్ట కోసం ఉమ్మడి జిల్లా నాయకత్వం బాధ్యత వహించాలి

పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ అంశాలపైన పలు సూచనలు చేశారు.నియోజకవర్గాల వారీగా వివరాలు అందజేశారు పార్టీ నేతలు.జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన తెలంగాణ బిడ్డల ఓటు హక్కును కాపాడేందుకు పార్టీ తరఫున ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. త్వరలో రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఓటర్ల ఓట్ల జాబితా సవరణ కోసం ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన విషయంలో లక్షలాది మంది తెలంగాణ ఎన్ఆర్ఐల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నదని కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో గల్ఫ్ బాట పట్టిన తెలంగాణ బిడ్డల ఓటు హక్కులు తొలగించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని పార్టీ తరఫున కలుస్తామని తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీల సమావేశంలో సీనియర్ నేతలతో కూడిన సమీక్షా సమావేశంలో కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే వందలాది మంది ఎన్ఆర్ఐలు తమ స్థానిక శాసన సభ్యులకు, మాజీ శాసన సభ్యులకు ఫోన్లు చేసి ఆందోళన చెందుతున్న విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేటీఆర్.. ఈ విషయంలో జాతీయ ఎన్నికల సంఘాన్ని కలిసి తెలంగాణ ఎన్నారైల ఓటు హక్కును కాపాడేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఇందుకు సంబంధించి పార్టీ తరఫున ఒక సీనియర్ ప్రతినిధి, నాయకుల ప్రతినిధి బృందాన్ని, ఎమ్మెల్యేలు, ఎంపీల బృందాన్ని ఢిల్లీకి పంపనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఢిల్లీకి పంపనున్నట్లు తెలిపారు, దీంతోపాటు స్థానికంగా కూడా పార్టీ తరఫున ఎస్ఐఆర్ కోసం నియమించిన బూత్ లెవెల్ అసిస్టెంట్ల ద్వారా గల్ఫ్‌లోని తెలంగాణ బిడ్డల ఓటు హక్కును కాపాడేందుకు సహాయ సహకారాలు అందిస్తామని కేటీఆర్ తెలిపారు.తమకు కేటాయించిన బూత్ల పరిధిలో గల్ఫ్ ఎన్ఆర్ఐల వివరాలు సేకరించి వారి ఓటు హక్కును ఎలక్షన్ కమిషన్ తొలగించకుండా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్చార్జు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. దీంతోపాటు పార్టీ తరఫున ఎస్ఐఆర్ కోసం నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్లతో కూడా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణను కేటీఆర్ నేతలకు వివరించారు. పార్టీ పెట్టిన తొలినాళ్లలోనే జిల్లా పరిషత్ను గెలుచుకొని భారత రాష్ట్ర సమితికి ఆది నుంచి నిజామాబాద్ జిల్లా ఒక బలమైన కోటగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక అవకాశంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. కేసీఆర్ సూచించినట్లు సభ్యత్వ నమోదును కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, దీంతోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని కూడా పకడ్బందీగా నిర్వహించి ఏ ఒక్క పౌరుడి ఓటు హక్కు తొలగించకుండా చూడాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలంతా తమ స్థానిక నియోజకవర్గాల్లో ఉన్న స్థితిగతులపైన కేటీఆర్‌కి వివరాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన, చేస్తున్న మోసాల వలన అనేక వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని, తిరిగి కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న ఎన్నికల నాటికి తిరిగి జిల్లాలో భారత రాష్ట్ర సమితి పూర్తిగా స్వీప్ చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని నేతలు తెలిపారు.

## రైతులు ఇబ్బంది పడుతున్న ముఖ్యమంత్రి పట్టించుకోవటం లేదు

ధరాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత దుర్మార్గపూరితంగా వ్యవహరిస్తుందంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం కారణంగా వరి కుప్పలపైన రైతులు చనిపోతున్నారని, ఆ సంఘటనలు చూస్తుంటే బాధనిపిస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, తరుగు పేరుతో అన్యాయం చేయవద్దంటూ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. టీఆర్ఎస్, శ్రేణులు, మహిళలు, రైతులు ఈ ధర్నా లో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రైతులు ఎంత ఇబ్బంది పడుతున్న సరే ఈ ముఖ్యమంత్రి పట్టించుకోవటం లేదన్నారు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖ పై కనీసం రివ్యూ చేయలేదని మండిపడ్డారు. ధర్నాకు దిగిన కవిత గారితో సహా రైతులు, మహిళలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. మహిళలు, రైతులు అని కూడా చూడకుండా ఓవరాక్షన్ చేశారు. కవిత గారిని అరెస్ట్ చేసి ఫలక్ నుమా స్టేషన్ కు తరలించి అనంతరం విడుదల చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు వరి కుప్పలపై చనిపోతుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని కవిత ప్రశ్నించారు. రైతుల దుఃఖం మామూలుగా లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 48 డిగ్రీల ఎండలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతుంటే వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. అత్యంత కర్కోటక, అమానవీయ ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు. కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ సర్కార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలనే తాము సచివాలయం ఎదుట వడ్లు పోసి నిరసన తెలిపామని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయకపోగా తరుగు పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టేందుకే గ్రేడ్ ఏ ధాన్యాన్ని గ్రేడ్ బీ అని రిజిస్టర్ చేస్తున్నారని చెప్పారు. కలెక్టర్లు కూడా రైతులకు అన్యాయం చేస్తున్నారని కవిత ఆరోపించారు. ఇక నైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోని రైతుల సమస్యలను పట్టించుకోవాలన్నారు. లేదంటే రేపటి నుంచి అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వడ్లు, జొన్నలు, పొద్దు తిరుగుడు సహా అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వాలని, రైతుల గోసను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని సూచించారు. దళారుల చేతిలో మోసం పోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మీద రివ్యూ చేసి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం -- రైతులు తీవ్ర ఇబ్బందులు:కప్పాటి పాండురంగా రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే22 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్,టిఆర్ఎస్ నాయకులు కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు.రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యంలో 50 శాతం కూడా కొనుగోలు చేయలేదని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల పేరుతో ఆరబెట్టిన ధాన్యానికీ 'తేమ ఎక్కువ'అని సాకులు చెబుతూ,



క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,నీడ వంటి కనీస సౌకర్యాలు లేక రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేవని విమర్శించారు.ధాన్యం విక్రయించినా రైతుల ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియక అయోమయం నెలకొంది.ఈ పరిస్థితుల వల్ల తదుపరి సాగు కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.సన్న రకం వరి పండించిన రైతులకు క్వింటాకు రూ. 500 బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గన్నీ బ్యాగులు సరఫరా చేయడంతో పాటు,తేమ శాతం పేరుతో రైతులను వేధిస్తున్న మిల్లర్లు,అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, లేకపోతే రైతుల తరఫున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సంద ర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే







యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

బొమ్మలరామారం మండలం నాగి నేనిపల్లి,బొమ్మలరామారం,చీకటి మామిడి కేంద్రాలలో వడ్ల కొనుగో లు కేంద్రాలలో పర్యటించి రైతుల కు ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చెయ్యాలని అధి కారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో ధాన్యం,కొనుగోలు కేం ద్రాల్లో నెలకొన్న తీవ్రజాప్యం,మౌలి క వసతుల లేమి తరుగు-తేమ పే రుతో జరుగుతున్న దోపిడీని అరి కట్టి,యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్ర భుత్వం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేసారు. సకాలంలో చెల్లింపులు,ధాన్యం లి ఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లే కుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలి అని డిమాండ్ చేసారు, రైస్ మిల్లర్ల అందరూ కుమ్మకూయి రైతులకు బస్తాకు కోత పెడుతున్న మిల్లర్లపై జిల్లా కలెక్టర్ చర్యలు తీ సుకోవాలని డిమాడ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మ న్ బాల నరసయ్య,సర్పంచులు జ్యోతి బీరప్ప,ఉమాదేవి శ్రీకాంత్, నాగరాజు మాజీ సర్పంచులు ఆం జనేయులు శ్రీనివాస్ గౌడ్,దామో దర్,వార్డు మెంబర్లు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడల వృత్తిపై కార్పొరేట్ కన్ను? తాడి ఫెస్టివల్‌కు వ్యతిరేకంగా పోరాటం

- బందారం అనిల్ గౌడ్.

తెహెల్కా హైదరాబాద్ మే22 ప్రతినిధి:

తాడి మ్యూజికల్ ఫెస్టివల్ పేరుతో గౌడల సంప్రదాయ వృత్తిని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నెల 24న నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న ఈ కార్యక్రమం గౌడల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అఖిల భారత గౌడ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్ పేర్కొన్నారు. రామ్ దేవ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఈవెంట్ గౌడల జీవన విధానానికి విరుద్ధమని ఆయన అన్నారు.తాటి చెట్లు,కల్లుగీత వృత్తి గౌడల జీవనాధారం మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని స్పష్టం చేశారు.కల్లుగీత కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న సమయంలో,కార్పొరేట్ సంస్థలు తాడి పేరుతో భారీ ఈవెంట్లు



నిర్వహించడం అన్యాయమని విమర్శించారు.సాధారణంగా కల్లు అమ్మితే కేసులు నమోదు చేసే ప్రభుత్వం,ఇదే పేరుతో కార్పొరేట్ ఈవెంట్లకు అనుమతులు ఇవ్వడంపై ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా బీసీల పక్షాన ఉంటే ముందుగా గౌడల జీవన హక్కులను రక్షించాలని సూచించారు.లేదంటే గౌడ జాతిపై జరుగుతున్న అన్యాయానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో, జరగబోయే "తాడి మ్యూజికల్ ఫెస్టివల్" కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని టీపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను డిమాండ్ చేశారు. గౌడల వృత్తి, సంస్కృతి, ఆత్మగౌరవంపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి తగిన సమాధానం ఇస్తామని బందారం అనిల్ గౌడ్ స్పష్టం చేశారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు తీవ్ర వ్యతిరేకత

-కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ.
-భూమి కేటాయిస్తే రాజీనామాలకు సిద్ధం
-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే22 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంశం రంగారెడ్డి జిల్లా రాజకీయ,ప్రజా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.కొంగరకలాన్‌లో జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" జిల్లా స్థాయి సమావేశంలో ఈ సమస్య ప్రధాన అంశంగా మారింది. కొత్తూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలసి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం



సమర్పించి,డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రంగా స్పందిస్తూ,ప్రజల ఆరోగ్యం,భవిష్యత్తును పణంగా పెట్టే నిర్ణయాలు తీసుకుంటే తామంతా రాజీనామాలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం,ప్రజల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకోరాదని,వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాద గిరిగుట్ట పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన

-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదగిరిగుట్టకు ఉదయం తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా,తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్య టన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ముఖ్యమంత్రి పర్యటన విజయ వంతంగా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై సమగ్రంగా స మీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.యాదగిరిగుట్ట టెం పుల్ సిటీ పరిసరాల్లో జరుగుతు న్న అభివృద్ధి పనులు, భద్రతాచర్య లు, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి,అక్కడ చేపట్టిన సదు పాయాలను పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా





ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపో కలకు సంబంధించిన మార్గదర్శకా లను అధికారులతో చర్చించి అవ సరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పర్యటనను విజ యవంతం చేయడానికి అధికారు లు సమన్వయంతో పనిచేయాల ని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసు కోవాలని సూచించారు. యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి రాక తో టెంపుల్ సిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశా భావం వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ ల అధికారులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## చిట్యాల శ్వేతకు హృదయ పూర్వక శుభాకాంక్షల తెలియజేసిన అజయ్ కుమార్




కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 22

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా చిట్యాల శ్వేత ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షల తెలియజేసిన టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ కోర్డినేటర్ అజయ్ కుమార్.

## గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



ఆదోని మే( 22)తెహెల్కా న్యూస్ :

ఆదోని పట్టణం, వసంత టాకీస్ సమీపంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం వత్ససహిత గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసినవి. ప్రతిరోజు ఇస్కాన్ ధర్మప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు మహేంద్రకర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు జె. ఈశ్వరరావు, కార్యదర్శి జవేల్కర్ బాబురావు, సంయుక్త కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు, కోశాధికారి పతంగి నరసింగరావు, వడే రఘు, సూత్రవే ఆనంద్, సరోదే వెంకోబరావుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనగణనలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్ రామ్



తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే22 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

జనగణన కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్ల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ కమిషనర్ మరియు ఛార్జ్ అధికారి బి.వెంకట్ రామ్ తెలిపారు.జనగణనలో భాగంగా ప్రతి ఎన్యూమరేటర్ తప్పనిసరిగా ప్రతి గృహాన్ని సందర్శించి వివరాలను పారదర్శకంగా సేకరించాలని,ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు.జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ,ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ధారించాలని ఆదేశించారు.ప్రజలందరూ జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని,వారు అందించే సమాచారం దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి ఎన్యూమరేటర్ రోజుకు కనీసం 40 గృహాల వివరాలు నమోదు చేయాలని,ప్రభుత్వం నిర్దేశించిన గడువు జూన్ 9 లోపు జనగణన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బి.వినయ్ కుమార్,ఫీల్డ్ ట్రైనర్ విజయ్ భాస్కర్ రెడ్డి,సిబ్బంది మధుసూదన్ రెడ్డి,శాంతి కుమార్,అభిరామ్,లోకేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెహెల్కా
శనివారం ,23 మే, 2026

# మండుతున్న ఎండలు: డివిజన్ల ప్రజలకు కీలక సూచనలు!

–బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు పోచంపల్లి రాజేందర్ రెడ్డి.

ఎల్బీనగర్, నాగోల్, మే 22,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



రాష్ట్రవ్యాప్తంగా భానుడు భగభగలాడుతున్నాడు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం, నాగోల్,మరియు జి.ఎస్.ఐ డివిజన్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు పోచంపల్లి రాజేందర్ రెడ్డి, ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన సూచించిన 5 ముఖ్యమైన జాగ్రత్తలు ఇవే:అత్యవసరమైతేనే బయటకు రావాలి: మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రాకూడదు. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి: దాహం వేయకపోయినా సరే తరచూ మంచినీరు తాగాలి.శరీరానికి చలవ నిచ్చే మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం వంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఆయిల్, హై ప్రోటీన్ స్టాల్ ఎక్కువగా ఉన్న పదార్థాలు జోలికి వెళ్ళకండి, ఆల్కహాల్, టీ, కాఫీ లకు దూరంగా ఉండండి. పెద్దలు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ: వృద్ధులు, చిన్న పిల్లలు ఎండ దెబ్బకు త్వరగా గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి వారిని ఎండలో తిరగనివ్వకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంచాలి బయటకు వెళ్తే గొడుగు, టోపీ, టవర్, కాటన్ దుస్తులు ధరించడం తప్పనిసరి: డివిజన్లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద కుటుంబానికి 27 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన శ్రీ చెన్నకేశవస్వామి హిందూ ధర్మ ప్రచార సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు.... పూజారి కోటపాడు శ్రీనివాసాచార్యులు




శిరివెళ్ల. తెహెల్కా న్యూస్ ( మే 22) :-

శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పూజారి శ్రీనివాసా చార్యులు మరియు ప్రభావతమ్మ దంపతులు తమ ట్రస్ట్ ద్వారా శుక్రవారం పేద కుటుంబానికి 27 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కోటపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి అనారోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఖర్చులకు మరియు మద్దిలేటి కుమార్తె విద్యాభ్యాసానికి ఈ ఆర్థిక సహాయం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తండ్రి అనారోగ్య పరిస్థితుల కారణంగా బాలికా విద్యకు అంతరాయం ఏర్పడకూడదన్న సదుద్దేశంతో ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు పూజారి శ్రీనివాసా చార్యులు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో చేసిన ఈ సేవాభావం పట్ల కోటపాడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మదన్ గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో స్వర్ణ పల్లకి సేవ

–భక్తులతో కిక్కిరిసిన శ్రీ మఠం.

మంత్రాలయం మే (22)తెహెల్కా న్యూస్ :



పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో వృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు, గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజీ వారు శేష వస్త్రం, పుష్ప, ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పీఆర్వో పురాణిక్ అనంత స్వామి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జీ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీతో ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రం

–పట్నం మహేందర్ రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే22 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



రంగారెడ్డి జిల్లా:ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే స్వర్గధామంగా రూపుదిద్దుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.ప్రజా పాలనలో అభివృద్ధి మరియు సంక్షేమం జోడెద్దులా ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన,ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రజలతో కలిసి బీపీ పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేసేందుకు కట్టుబడి ఉందని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.గత రెండేళ్లలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి,సంక్షేమం వేగంగా పురోగమించాయని వివరించారు.జిల్లాలో రైతు భరోసా కింద లక్షలాది రైతులకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని, రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,కొత్త రేషన్ కార్డులు,ఆసరా పింఛన్లు,మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఫ్యూచర్ సిటీపై వస్తున్న ఆరోపణలు అసత్యమని,భవిష్యత్తులో ఇది తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టుబడుల కేంద్రంగా నిలబెడుతుందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలవుతున్నాయని,అర్హులైన వారికి పారదర్శకంగా లబ్ధి అందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేరు మహిళలకు కుట్టు మిషన్ల లో తొలి ప్రాధాన్యత కల్పించాలి

–రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిల య్యకు మేరు సంఘం వినతి.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:



టైలరింగ్ వృత్తినే ప్రధాన జీవనా ధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్న మేరు కుల మహిళల కు ప్రజాపాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న స్వింగ్,కుట్టు మిషన్ టు ఉమెన్ పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా మేరు సంఘం నాయకులు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకు లు మాట్లాడుతూ... మేరు కులానికి చెందిన అనేక కు టుంబాలు తరతరాలుగా టైలరిం గ్ వృత్తినే ఆధారంగా చేసుకుని జీ విస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం స మృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు పారదర్శకం గా పథకం అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లారు.అదేవిధంగా మేరు కుల మహిళలకు టైలరింగ్ ప్రధాన జీవ నాధారమని,వారికి ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్యతో పాటు జి ల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ స మస్యపై సానుకూలంగా స్పందిం చి,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.నా పీఆర్వో గా పని చే స్తున్న ఆదిమూలం సురేష్ కూడా మేరు కుల బిడ్డనే కావున తప్ప కుండా మిషన్ల పంపిణీ లో మీకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని బీర్ల అయిలయ్య సంఘం నాయ కులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువ నగిరి జిల్లా మేరు సంఘం అధ్యక్షు లు కాటారం భాస్కర్,గౌరవ అధ్య క్షులు బొడ్డు సత్యనారాయణ,తు ర్కపల్లి మండల మేరు సంఘం అ ధ్యక్షులు

# ప్రజలకు ఉపశమనం కల్పించాలి

–చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

–ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,మే 22,తేహెల్క న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రోజు చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్.బి.నగర్ జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఈ.ఈ.రోహిణి తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నెలన్నర క్రితం తవ్విన రోడ్డు పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అండర్‌పాస్ వద్ద సగం రోడ్డు మాత్రమే పూర్తి చేసి పనులను మధ్యలో నిలిపివేయడంతో హయత్‌నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యూ-టర్న్ కోసం ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవు తున్నాయని తెలిపారు. ప్రతి రోజు వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో భారస నాయకులు గండికోట శ్రీనాథ్, ఛాతిరి మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ ట్రైనింగ్

ఎల్.బి.నగర్,మే 22,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించేందుకు కుట్టు శిక్షణ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.చంపాపేట్ డివిజన్ పరిధిలోని మోడల్ మార్కెట్ భవనం వెనుక ఉన్న కమ్యూనిటీ హాల్ నందు జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు కుట్టు యంత్రాల వినియోగం,వివిధ రకాల దుస్తుల కుట్టు విధానాలు, ఆధునిక డిజైనింగ్ పద్ధతులపై నిపుణులచే శిక్షణ అందించబడుతుంది అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఆసక్తి గల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్,ట్రైనర్ స్వయంప్రభ,రమాదేవి, ఉష,సంధ్య,ప్యారి,స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు,చుట్టుపక్కల మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భువనగిరి ఈద్గా భూమి కేసులో వక్ఫ్ బోర్డుకు అనుకూలంగా హై కోర్టు సంచలన తీర్పు. అడ్వకేట్ రహీమ్‌కు ఘన సన్మానం.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:



భువనగిరి టౌన్‌లోని చెరువు కట్ట భూమి వివాదంలో తెలంగాణ హై కోర్టులో సమర్థవంతంగా వాదన లు వినిపించి,వక్ఫ్ బోర్డుకు అను కూలంగాతీర్పు వచ్చేలా కృషి చేసి న ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ రహీమ్‌ను ముస్లిం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకు లు ఖ్వాజా బషీరుద్దీన్ మాట్లాడు తూ.. భువనగిరి ఈద్గాకు అనుకూలంగా హైకోర్టు నుండి ఇంతటి పెద్ద తీర్పు రావడం ఎంతో సంతోషకరమన్నా రు.గత కొన్ని సంవత్సరాలుగా భు వనగిరి టౌన్ (చెరువు కట్ట) సమీ పంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆయన పే ర్కొన్నారు.ఆ భూమిని పట్టా భూ మిగా చిత్రీకరిస్తూ,రెవెన్యూ శాఖ కు మరియు హైకోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించి,గత ఈద్- ఉల్-ఫితర్ (రమజాన్) ప్రార్థనల నిర్వహణకు సైతం ఆటంకాలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, హైకోర్టులో ఇరువర్గాల న్యాయవాదుల మధ్య జరిగిన సుదీర్ఘ వాదనల్లో భువనగిరి కి చెందిన ప్రముఖ అడ్వకేట్ రహీమ్ తన అద్భుతమైన ప్రతిభను కన బరిచారు. కోర్టు ముందు బలమైన డాక్యుమెంటరీ ఆధారాలను సమ ర్పిస్తూసదరు భూమి పూర్తిగా వక్ఫ్ బోర్డుకు చెందినదేనని నిరూపిం చారు.గతంలో లోయర్ కోర్టు మరి యు రెవెన్యూ కలెక్టర్ సైతం ఈ భూమి వక్ఫ్ బోర్డుదేనని ధృవీకరిం చిన విషయాన్ని ఆయన న్యాయ స్థానం దృష్టికి తీసుకెళ్లారనీ వార న్నారు. అడ్వకేట్ రహీమ్ వినిపించిన బల మైన వాదనలను,కేసులోని అన్ని కోణాలను పరిశీలించిన గౌరవ హైకోర్టు.ఆక్రమణదారులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ (Dismiss) తీర్పునిచ్చింది. గెలుపు ఎప్పుడూ సత్యానిదే అని వారు సందర్భంగా అన్నారు.ద ఈ చారిత్ర

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి : డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ మే22 :

పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు ఆటోకు తాడు కట్టి లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పెరిగిన ఇంధన ధరలతో సామాన్య ప్రజలు, ఆటో డ్రైవర్లు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, శుభప్రద్, రామ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి ..

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు..

బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి....

-ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్...



తెహల్కా మే22: ఖమ్మం

ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ

-పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'

-నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'

-'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

తెహల్కా హైదరాబాద్:

డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతో ందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ఫైనాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా.. సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ -- ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.




# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం

దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు

పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు

విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు

వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు

-బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెహల్కా హైదరాబాద్:

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఫైనాన్స్ - ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి (సోలార్ పవర్ ) విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2% గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7% తో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం □2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం □4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. మహిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.





# క్రీడలు

## సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా పడింది. గుజరాత్ టైటాన్స్‌తో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ వేశారు. గైక్వాడ్‌కు 24 లక్షల జరిమానా విధించినట్లు ఐపీఎల్ తన ప్రటకనలో తెలిపింది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా పడింది. గుజరాత్ టైటాన్స్‌తో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ పడింది. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 89 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో అయిదు సార్లు చాంపియన్ అయిన చెన్నై ప్లే ఆఫ్స్‌కు అర్హత కోల్పోయింది. చెన్నై జట్టు రెండో అఫెన్స్‌గా భావిస్తూ .. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద జరిమానా విధించారు. గైక్వాడ్‌కు 24 లక్షల ఫైన్ వేసినట్లు ఐపీఎల్ తన ప్రటకనలో తెలిపింది. చెన్నై జట్టులోని మిగితా సభ్యులకు, ఇంపాక్ట్ ప్లేయర్‌కు కూడా 6 లక్షల జరిమానా లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో చెప్పింది. ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కథ ఈ యేటి ఐపీఎల్‌లో ముగిసింది. గుజరాత్ టైటాన్స్ ఇచ్చిన ఆఖరి పంచ్‌కు 19వ సీజన్‌లో లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన చెన్నై జట్టు గురువారం జరిగిన తమ ఆఖరి మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో టైటాన్స్ చేతిలో చిత్తయింది. దాంతో సాంకేతికంగా మాత్రమే రేసులో ఉన్న చెన్నై ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. మరోవైపు వరుసగా ఐదు విజయాల తర్వాత గత పోరులో కోల్‌కతా చేతిలో ఓడిన టైటాన్స్.. సీఎస్కేపై భారీ విజయంతో రెండో స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 7ఫోర్లు, 4సిక్సర్లతో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లతో 64), బట్లర్(27 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లతో 57 నాటౌట్), అర్ధసెంచరీలతో గుజరాత్ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. అనంతరం మహ్మద్ సిరాజ్ (3/26), రబాడ (3/32), రషీద్ ఖాన్ (3/18) బౌలింగ్ దెబ్బకు సీఎస్కే 13.4 ఓవర్లలో 140 రన్సకే ఆలౌటైంది. శివం దూబే (17 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 47) తప్ప మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## అందుకే ఆఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో రోకో



వచ్చే నెలలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ (రోకో)ను జట్టులోకి ఎంపిక చేయడంపై ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సీనియర్ సెలెక్షన్ కమిటీ తొలుత వీరికి విశ్రాంతి ఇవ్వాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే జరుగతున్న సిరీస్ కావడంతో ఆటగాళ్లపై ఉండే పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని రోకోకు బ్రేక్ ఇవ్వాలని సెలెక్టర్లు అనుకున్నారు. అయితే, ఇద్దరూ ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో కేవలం వన్డే ఫార్మాట్ లో మాత్రమే కొనసాగుతుండటంతో.. వారికి మ్యాచ్ ప్రాక్టీస్ అవసరమని సెలెక్షన్ కమిటీ భావించింది. నిరంతరం వన్డేలు ఆడితేనే లయ తప్పకుండా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకుంది.అలాగే, భారత జట్టు ప్రస్తుతం మార్పుల దిశగా వెళ్తోంది. ఇలాంటి సమయంలో యువ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి జట్టులో కుదురుకోవాలంటే.. ఈ దిగ్గజాల అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని టీమ్ మేనేజ్‌మెంట్ భావించినట్టు తెలుస్తోంది. దాంతో పాటు 2027 వన్డే ప్రపంచకప్‌కు ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే ఉంది. సీనియర్ల ప్రదర్శనను, వారి ఫిట్‌నెస్ స్థాయిలను నిరంతరం పరిశీలించడానికి కూడా ఈ సిరీస్ ఉపయోగపడనుంది.భారత్-ఆఫ్ఘాన్ వన్డే సిరీస్ జూన్ 13న ప్రారంభం కానుంది.

## ఆర్సీబీతో అమీతుమీ -ఇలా గెలిస్తేనే క్వాలిఫయర్ 1లో సన్‌రైజర్స్



చివరి లీగ్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కమిన్స్ సేన ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తే 18 పాయింట్లతో రెండో స్థానానికి దూసుకెళ్లడం ఖాయం. ఆరంభ పోరులో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది. పంతొమ్మిదో సీజన్‌లో బ్యాటర్ల విధ్వంసానికి, బౌలర్ల సంచలన ప్రదర్శన తోడవ్వగా ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ క్వాలిఫయర్ 1 ఆడేందుకు పోటీ పడుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న చివరి లీగ్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కమిన్స్ సేన ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తే 18 పాయింట్లతో రెండో స్థానానికి దూసుకెళ్లడం ఖాయం. దాంతో.. ఉప్పల్ స్టేడియంలో ఆర్సీబీని చిత్తు చేసి.. ఆరంభ పోరులో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది.గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో ర్యాంకులో పాగా వేసింది.

# బిజినెస్

## విస్తరణ బాటలో ప్యారడైజ్




ప్యారడైజ్ బిర్యానీ విస్తరణ బాట పట్టింది. వచ్చే మూడేండ్లకాలంలో దేశవ్యాప్తంగా మరో 100 అవుట్‌లెట్లను తెరువనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో అభిక్ మిత్రా తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, చెన్నైలలో 57 అవుట్‌లెట్లు ఉండగా, వచ్చే మూడేండ్లకాలంలో బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, పుణె, న్యూఢిల్లీ, ముంబై మార్కెట్లోకి ప్రవేశించనున్నట్టు ప్రకటించారు. ఇందుకోసం 100 అవుట్‌లెట్లను తెరువడానికి రూ.100 కోట్ల వరకు పెట్టుబడిగా పెడుతున్నట్టు చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.280 కోట్లుగా ఉన్న టర్నోవర్, వచ్చే మూడేండ్లలో రూ.500 కోట్లకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. ప్యారడైజ్ బిర్యానీలో 100 శాతం వాటా కలిగివున్న సమారా క్యాపిటల్ ఈ నిధులను సమకూర్చనున్నది.

## ఎల్‌ఐసీ లాభం 23,420 కోట్లు

भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.23,420 కోట్ల నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.19,013 కోట్ల కంటే ఇది 23 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,28,805 కోట్ల నుంచి రూ.2,53,592 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో తొలి ఏడాది ప్రీమియం వసూళ్లు 11,069 కోట్ల నుంచి రూ.12,970 కోట్లకు చేరుకోగా, రెన్యూవల్ ప్రీమియం వసూళ్లు రూ.79,138 కోట్ల నుంచి రూ.81,933 కోట్లకు చేరాయని తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.9,73, 288 కోట్ల ఆదాయంపై రూ.57,419 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎల్ఐసీ సీఈవో, ఎండీ ఆర్ దొరైస్వామి మాట్లాడుతూ..బీమా ప్రీమియంపై జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతో బీమా వ్యాపారం పుంజుకోవడానికి దోహదపడిందన్నారు. వ్యక్తిగత, జీవిత బీమా పాలసీలపై 18 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తిగా ఎత్తివేసిన విషయం తెలిసిందే.

## మెలోడీ ఉత్పత్తిని పెంచిన పార్లే




మెలోడీ టోఫీ చాక్లెట్ల ఉత్పత్తిని పార్లే ప్రొడక్ట్స్ పెంచేసింది. విదేశీ పర్యటనలో ప్రధాని మోదీ.. ఇటలీ ప్రధాని మెలోనీకి ఈ మెలోడీ చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చినది తెలిసిందే. ఆ వీడియో వైరల్ కావడంతో సదరు చాక్లెట్లకు ఇప్పుడు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో చాక్లెట్ల తయారీని పార్లే పెంచింది. కాగా, మెలోనీ, మోదీ ఇరువురి పేర్లను కలిపితే వచ్చే సంక్షిప్త రూపంగా మెలోడీ ఉండటంతోనే మోదీ గిఫ్ట్ ఇవ్వగా.. ఇదీ కంపెనీకి లాభిస్తున్నది. మెలోడీ టోఫీ చాక్లెట్ల ఉత్పత్తిని పార్లే ప్రొడక్ట్స్ పెంచేసింది. విదేశీ పర్యటనలో ప్రధాని మోదీ.. ఇటలీ ప్రధాని మెలోనీకి ఈ మెలోడీ చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చినది తెలిసిందే. ఆ వీడియో వైరల్ కావడంతో సదరు చాక్లెట్లకు ఇప్పుడు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇక బుధవారం స్టాక్ మార్కెట్‌లో చాక్లెట్లను తయారు చేస్తున్నది పార్లే ఇండస్ట్రీస్ లిమిటెడేనని భావించి మదుపర్లు ఆ కంపెనీ షేర్లను ఎగబడి కొనేశారు.

## అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్‌లోని హైదరాబాద్ ఎగుమతి దారులు




హైదరాబాద్‌లోని ఎగుమతిదారులు, అంతర్జాతీయ మార్కెట్లలోని వినియోగదారులను తమ ఉత్పత్తులతో చేరుకునేందుకు అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్‌ను ఉపయోగించుకుంటూ, ఈ-కామర్స్ ఎగుమతుల ద్వారా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్‌ను ఎక్కువగా అందిపుచ్చుకుంటున్నారు. కలప ఉత్పత్తులు, వస్త్రాలు, ఆభరణాలు, గృహ, వంటగది ఉత్పత్తులతో సహా బలమైన తయారీ రంగానికి ప్రసిద్ధి చెందిన హైదరాబాద్, భారతదేశం నుంచి సరిహద్దుల మీదుగా జరిగే ఈ-కామర్స్‌కు కీలక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. నేడు తెలంగాణలో అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్‌లో కన్నా ఎక్కువ ఎగుమతిదారులు ఉన్నారు. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్ తదితర నగరాలు రాష్ట్రం నుంచి వృద్ధి చెందుతున్న ఎగుమతుల వేగానికి మద్దతుగా నిలుస్తున్నాయి. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులతో అనుసంధానం అయ్యేందుకు వుడీ24ఇంటో7కు ప్రైమ్ డే ఒక గొప్ప అవకాశంగా నిలిచింది. తెలంగాణ నుంచి ఎదుగుతున్న చెక్క హస్తకళలు, ఆటల బ్రాండ్‌గా, ప్రైమ్ డేలో పాల్గొనడం ద్వారా అమెరికాలోని (ఖూూ) మార్కెట్‌లో మా ఉత్పత్తులను మరింత విస్తృతమైన ప్రేక్షకులకు ప్రదర్శించడానికి మాకు సహాయపడింది.

# 'పెద్ది' ఐటెం సాంగ్ వెనుక 50రోజుల కష్టం ఉంది-అనంత శ్రీరామ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సన కలయికలో రాబోతున్న 'పెద్ది' చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన ఈ సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో' ప్రోమో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. 'చీర.. చొక్కా.. చిక్కెడిపోవాలంటూ..' సాగే ఈ మాస్ లిరిక్స్ ముఖ్యంగా యువతను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే ఈ పాట వెనుక ఉన్న ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో తాను ఇప్పటివరకు సుమారు 30 పాటలు రాశానని, అయితే ఈ ఐటెం సాంగ్ కోసం చేసిన ప్రయోగం పూర్తిగా భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా వచ్చే ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు ఏకంగా 50 రోజుల సమయం పట్టిందని



అనంత శ్రీరామ్ వివరించారు. ఇదే సినిమాలో ఇప్పటికే ఆకట్టుకున్న 'రైరా రారా' పాట గురించి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారి నుంచి వచ్చిన ప్రశంసను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ పాట విన్న వెంటనే చిరంజీవి గారు స్వయంగా ఫోన్ చేసి, తన జీవిత తత్వాన్ని, ఆలోచనలను ఇప్పటి కాలానికి తగ్గట్టుగా అద్భుతంగా ఆవిష్కరించావంటూ కొనియాడారని, అది తన కెరీర్‌లోనే మర్చిపోలేని గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు. ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు ఏకంగాకాగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ ఐటెం సాంగ్‌ను మే 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇందుకోసం భోపాల్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేశారు. ఈ వేడుకలో మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ స్వయంగా లైవ్ కాన్సర్ట్ నిర్వహించి, వేదికపైనే ఈ పాటను ప్రదర్శించనుండడం విశేషం.

## 'రమణి కళ్యాణం' మూవీ రివ్యూ



విభిన్నమైన కథాంశాలతో వచ్చే చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడుతుంటారన్న సంగతి తెలిసిందే. ఆ కోవలోనే, 'నడవలేని ఒక అబ్బాయి, చూపులేని ఒక అమ్మాయి' మధ్య సాగే సరికొత్త ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'రమణి కళ్యాణం'. సూర్య వశిష్ఠ, దీప్షిక చంద్రన్ జంటగా నటించిన ఈ సినిమాను విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల సంయుక్తంగా నిర్మించారు. మే 22న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఒక రోజు ముందే ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో రివ్యూలో చూద్దాం **కథ** సంజన (దీప్షిక) చిన్నతనంలోనే జరిగిన ఒక ప్రమాదంలో కంటిచూపు కోల్పోతుంది. అయినప్పటికీ, తానొక అంధురాలినని ఎక్కడా కుంగిపోకుండా, ఎంతో ఆత్మవిశ్వాసంతో జీవిస్తుంటుంది. కిషోర్ (శ్రీనివాస రెడ్డి) నడుపుతున్న పబ్‌లో సింగర్‌గా, అలాగే ఒక ఎఫ్ఎమ్ రేడియోలో ఆర్జేగా పని చేస్తూ.. నలుగురు పిల్లలు, ఒక బామ్మతో కూడిన తన కుటుంబాన్ని పోషిస్తుంటుంది. మరోవైపు, కిషోర్ స్నేహితుడైన రాజ్ (సూర్య వసిష్ఠ) కాళ్లు పడిపోయి వీల్ చైర్‌కే పరిమితమవుతాడు. తన గతాన్ని, ఆశయాలను తలుచుకుంటూ బాధపడే రాజ్ జీవితంలోకి సంజన ప్రవేశిస్తుంది. మొదట్లో చిన్న గొడవతో ప్రారంభమైన వీరి పరిచయం, ఆ తర్వాత ఒకరిపైకొకరికి ఉన్న గౌరవంతో ప్రేమగా మారుతుంది. సంజన అందించిన స్ఫూర్తితో రాజ్ తన జీవితాన్ని కొత్తగా ప్రారంభించాలనుకుంటాడు. వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కాలని నిర్ణయించుకున్న తరుణంలో కథ ఎలాంటి మలుపులు తిరిగింది? అసలు రాజ్ వీల్ చైర్‌కే ఎందుకు పరిమితమయ్యాడు? సంజనతో ఉన్న ఆ నలుగురు పిల్లలు ఎవరు? చివరికి వీరి కళ్యాణం జరిగిందా లేదా? అనేదే మిగతా **విశ్లేషణ** ట్రైలర్, టీజర్లతోనే ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం, వెండితెరపై కూడా అదే వైవిధ్యాన్ని చూపించే ప్రయత్నం చేసింది. సినిమా ప్రథమార్ధం అంతా ప్రధాన పాత్రల పరిచయం, వారి మధ్య చిగురించే ప్రేమ చుట్టూ క్యూట్‌గా సాగుతుంది. ఇంటర్వెల్ లో వచ్చే ఒక భావోద్వేగ సన్నివేశం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతుంది. ఇక సెకండ్ హాఫ్ పూర్తిగా ఎమోషనల్ డ్రామాగా సాగుతుంది. వీరి పెళ్లి జరుగుతుందా లేదా అనే ఉత్కంఠను దర్శకుడు బాగానే నిర్వహించారు. ప్రీ-క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది. క్లైమాక్స్ సీన్లు మరింత హృదయవిదారకంగా ఉంటాయి. మనుషులకు శారీరక లోపాలు ఉన్నా, వాటిని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలనే మంచి సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుంది. *సాంకేతిక విభాగం:* సినిమాటోగ్రఫీ విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా, రిచ్‌గా ఉన్నాయి. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథలోని ఎమోషన్‌ను బాగా ఎలివేట్ చేసింది, కానీ పాటలు యావరేజ్‌గా ఉన్నాయి. ఎడిటింగ్ విభాగం ప్రథమార్ధంలో ఉన్న కొన్ని ల్యాగ్ సీన్స్‌పై మరింత దృష్టి పెట్టాల్సింది. దర్శకుడు విజయ్ ఆదిరెడ్డి ఇటువంటి సున్నితమైన కథాంశాన్ని తెరకెక్కించడంలో మంచి ప్రతిభే కనబరిచారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా బాగున్నాయి. *నటీనటుల ప్రతిభ:* దీప్షిక చంద్రన్ చూపులేని అమ్మాయి పాత్రలో అద్భుతంగా నటించింది. కొన్ని సీన్లలో నిజంగానే ఆమెకు కళ్లు లేవా అనేంత సహజత్వాన్ని ప్రదర్శించి సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సూర్య వసిష్ఠ సినిమా అంతా వీల్ చైర్‌కే పరిమితమైన సవాలుతో కూడిన పాత్రలో చక్కని హావభావాలు పండించాడు. శ్రీనివాస రెడ్డి ఎప్పుడూ కామెడీ పాత్రలతో నవ్వించే ఆయన, చాలా కాలం తర్వాత ఒక చక్కటి ఎమోషనల్ పాత్రలో కనిపించి మెప్పించారు. యాంకర్ శ్యామల, లోహిత్ కుమార్, చైతన్య జొన్నలగడ్డ, ప్రభావతి తదితరులు తమ పరిధి మేరకు ఆకట్టుకున్నారు. నటీనటుల ప్రతిభ: దీప్షిక చంద్రన్ చూపులేని అమ్మాయి పాత్రలో అద్భుతంగా నటించింది. కొన్ని సీన్లలో నిజంగానే ఆమెకు కళ్లు లేవా అనేంత సహజత్వాన్ని ప్రదర్శించి సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సూర్య వసిష్ఠ సినిమా అంతా వీల్ చైర్‌కే పరిమితమైన సవాలుతో కూడిన పాత్రలో చక్కని హావభావాలు పండించాడు. శ్రీనివాస రెడ్డి ఎప్పుడూ కామెడీ పాత్రలతో నవ్వించే ఆయన, చాలా కాలం తర్వాత ఒక చక్కటి ఎమోషనల్ పాత్రలో కనిపించి మెప్పించారు. యాంకర్ శ్యామల, లోహిత్ కుమార్, చైతన్య జొన్నలగడ్డ, ప్రభావతి తదితరులు తమ పరిధి మేరకు ఆకట్టుకున్నారు.బలాలు: వైవిధ్యమైన కథాంశం నటీనటుల అద్భుత నటన శ్రీనివాస రెడ్డి కొత్త కోణం ప్రీ-క్లైమాక్స్ ట్విస్ట్ & క్లైమాక్స్ నేపథ్య సంగీతం, నిర్మాణ విలువలు బలహీనతలు: నెమ్మదైన కథనం స్పష్టత లేని పాత్రలు రొటీన్ సెకండ్ హాఫ్ ముగింపు: 'రమణి కళ్యాణం' శారీరక వైకల్యాలు ఉన్న ఇద్దరు మనసుల మధ్య సాగే స్వచ్ఛమైన, ఎమోషనల్ ప్రేమకథ. రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, గుండెకు హత్తుకునే డ్రామాను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా నచ్చుతుంది.

## సత్యదేవ్ కొత్త సినిమా -'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బాక్సాఫీస్ వద్ద 'కరుప్పు' సునామీ



వారం రోజుల్లోనే రూ. 207 కోట్లు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మొదటి వారం ముగిసేసరికి ప్రపంచవ్యాప్తంగా రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. విడుదలైన ఏడు రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా రూ. 207 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సూర్య కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. మొదటి గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా నిలకడగా రాణించింది. ముఖ్యంగా తమిళ వెర్షన్ వసూళ్లు ఈ భారీ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన ఈ చిత్రంలో సూర్య, త్రిషలతో పాటు దర్శకుడు ఆర్జే బాలాజీ, శివద, యోగి బాబు, స్వాసిక తదితరులు కీలక పాత్రల్లో నటించారు. కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సూర్య కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. మొదటి గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా నిలకడగా రాణించింది. ముఖ్యంగా తమిళ వెర్షన్ వసూళ్లు ఈ భారీ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సూర్య కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. మొదటి గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా నిలకడగా రాణించింది. ముఖ్యంగా తమిళ వెర్షన్ వసూళ్లు ఈ భారీ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సూర్య కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. మొదటి గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా నిలకడగా రాణించింది. ముఖ్యంగా తమిళ వెర్షన్ వసూళ్లు ఈ భారీ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా సూర్య సరికొత్త మాస్ అవతారంలో కనిపించిన ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని వసూళ్లు సాధించే దిశగా దూసుకుపోతోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com